మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దినపత్రికకు
తెలంగాణ రాష్ట్రం లోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :189 ఎడిటర్: గొడిశాల సోమయ్య శనివారం 07-12-2024 పేజీలు :4 వెల : 2రూ

## తెలంగాణపై బీజేపీ ఫోకస్..



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, డిసెంబర్ 06: తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ తరువాత.. మరో ప్రధాన ప్రతిపక్ష పార్టీ బీజేపీ. ఏడాది కాలంగా ఈ పార్టీ చేసిన ప్రజా పోరాటాలు చాలా తక్కువే అని చెప్పాలి. గత ఎన్నికల సమయంలో అధికారం కోసం గట్టి పోరాటమే చేసిన బీజేపీ.. ఏడాది కాలంగా స్తబ్దుగా మారింది. ఎనిమిది లోక్‌సభ, ఎనిమిది అసెంబ్లీ స్థానాలు గెలచుకున్న బీజేపీ.. ఇప్పుడు గేర్ మార్చింది. మహారాష్ట్ర ఎన్నికల్లో అధికారం చేజిక్కించుకోవడంతో ఉత్సాహంతో ఉంది. తెలంగాణలో రానున్న ఎన్నికల్లో తన సత్తా చాటాలని ప్లాన్ చేస్తోంది. ఇందులో భాగాంగానే ముందుగా జీహెచ్ఎంసీ ఎన్నికలపై ఫోకస్ పెట్టింది. మరి తెలంగాణలో బీజేపీ ఎలాంటి వ్యూహం అమలు చేయనుంది.. ఆ పార్టీ నేతలు ఏం చేయబోతున్నారు.. ప్రత్యేక కథనం మీకోసం.. కింది వీడియోలో చూడొచ్చు..

## వాళ్ల వెన్నులో వణుకుపుట్టాలి..



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: తెలంగాణలో గంజాయి, డ్రగ్స్ అరికడుతున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. డ్రగ్స్ రవాణాదారులు తెలంగాణ రావాలంటే భయపడాలని హెచ్చరించారు. డ్రగ్స్‌పై కాలేజ్‌లు, స్కూళ్లలో అవగాహన కల్పించాలని సూచించారు. పిల్లల భవిష్యత్ పట్ల పాఠశాల యాజమాన్యాలు బాధ్యతగా ఉండాలని అన్నారు. డ్రగ్స్, గంజాయి కేసులు త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రాజకీయ ఒత్తిడి, పైరవీలకు తావులేకుండా అధికారులు పనిచేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పైరవీలు లేకుండా పోలీసులకు పదోన్నతులు, బదిలీలు చేస్తున్నామని తెలిపారు. పోలీస్, ఫైర్ శాఖల్లో 15 వేలమందికి నియామక పత్రాలు అందజేసినట్లు వివరించారు. సైబర్, డ్రగ్స్ పేరుతో కొత్త నేరాలు పుట్టుకొస్తున్నాయని హెచ్చరించారు. టీజీన్యాబ్‌కు డీజీ స్థాయి అధికారిని నియమించామని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ఇవాళ(శుక్రవారం) హైదరాబాద్ లో ఎస్టీఆర్ ఫ్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 2 వేలమంది సిబ్బందితో తెలంగాణ ఎస్టీఆర్ ఫ్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. అధునాతన పరికరాలు, కొత్త ఫైరింజన్లు కొనుగోలు చేశామని అన్నారు. ఎస్టీఆర్ ఫ్ వాహనాలు, బోట్లను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పోలీసులు చూడాలని సూచించారు.

## ఆర్థిక వ్యవస్థ చిన్నా భిన్నం చేశారు.




**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేకుండా కేసీఆర్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్నా భిన్నం చేసిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆరోపించారు. ప్రజలపై భారం వేయకుండా ఆర్థిక శాఖను ముందుకు కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రపంచ వాతావరణం వల్ల గ్రీన్ ఎనర్జీపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి పెట్టిందని చెప్పారు. త్వరలోనే కొత్త విద్యుత్ పాలసీ తీసుకురాబోతున్నామని చెప్పారు. ఇవాళ(శుక్రవారం) గాంధీ భవన్ లో భట్టి విక్రమార్క మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పై తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్ ప్రభుత్వం విద్యుత్ శాఖలో తీసుకున్న నిర్ణయాల వల్ల ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. ఒక్క యాద్రాద్రి, భద్రాద్రి పవర్ ప్లాంట్ లో బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయం వల్ల ప్రతి ఏటా రూ.170 కోట్లకు పైగా భారం పడుతుందన్నారు. ఛత్తీస్ గడ్ ఒప్పందాల వల్ల రూ.630 కోట్ల ఆర్థిక భారం ప్రభుత్వంపై పడుతుందని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిచేసి యాదాద్రిలో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్రారంభిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం తప్పుడు నిర్ణయాల వల్ల విద్యుత్ డిస్కంలపై దాదాపుగా రూ.10వేల కోట్ల భారం పడుతుందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా 24 గంటల పాటు కరెంటు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు.

## రెడీ అయిన తెలంగాణ తల్లి విగ్రహం..



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ తల్లి విగ్రహ నమూనాను తాజాగా ప్రభుత్వం అధికారికంగా విడుదల చేసింది. డిసెంబర్ 9న సచివాలయం ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారు. పోరాట స్ఫూర్తిని ప్రతిధ్వనించేలా పిడికెల్లో బిగిసిన చేతులతో, నుదుటిన ఎర్రటి కుంకుమ బొట్టుతో చెవికి బంగారు కమ్మలతో, ఆకుపచ్చ రంగు చీరలో, ఎడమ చేతిలో కంకి, మొక్కజొన్న కంకి, చేతికి ఎర్రటి ఆకుపచ్చ గాజులు, కాలికి మెట్టెలు గజ్జలు, ముక్కుకి ముక్కు పడక, మెడలో మూడు రకాల ఆభరణాలు ధరించి ఉన్న తెలంగాణ తల్లి విగ్రహ నమూనాని ప్రభుత్వం విడుదల చేసింది. ఈ విగ్రహం సాధారణ మహిళను పోలినట్లుగా ఉంది. సచివాలయంలోని ప్రాంగణంలో 20 అడుగుల ఎత్తులో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. సగటు తెలంగాణ ఆడపడుచుకు ప్రతిబింబంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని తీర్చిదిద్దారు. తెలంగాణ సాంస్కృతి ఉట్టిపడేలా తెలంగాణ తల్లి విగ్రహాన్ని తీర్చిదిద్దామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించుకుంది. ఈ నెల 9న లక్ష మంది మహిళలతో కలిసి విగ్రహావిష్కరణ చేయనున్నారు. ప్రధాన ప్రతిపక్ష నాయకుడు కేసిఆర్‌తో పాటు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్లుకు సైతం ప్రభుత్వం ఆహ్వానం పంపనుంది. వీరితోపాటు తెలంగాణ ఉద్యమకారులకు మేధావులకు విద్యావంతులకు వివిధ రంగాల్లో ప్రముఖులందరికీ విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా ఆహ్వానాలు అందనున్నాయి.

## ఇక బ్యాంకు ఖాతాకు 4 నామినీలు..



**నమస్తే హైదరాబాద్ :** బ్యాంకింగ్ చట్టాల సవరణ బిల్లు డిసెంబర్ 3న లోక్‌సభలో ఆమోదం పొందింది. ఈ బిల్లు ఒక బ్యాంకు ఖాతాలో 4 నామినీలను జోడించడానికి అందిస్తుంది. కొత్త బ్యాంకింగ్ చట్టం బిల్లులో డిపాజిటర్లకు మెరుగైన రక్షణ, ప్రైవేట్ బ్యాంకుల్లో మెరుగైన సేవలందించే అంశాలు కూడా ఉన్నాయి. క్లెయిమ్ చేయని షేర్లు, బాండ్‌లు, డివిడెండ్‌లు, వడ్డీ లేదా రిడెంప్షన్ ఆదాయాలను విద్య నిధికి బదిలీ చేయడానికి బిల్లు సులభతరం చేస్తుంది. ఇది పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడుతుంది. బదిలీ, వాపసు క్లెయిమ్‌ల కోసం సౌకర్యాన్ని అందిస్తుంది. బిల్లులోని ఇతర ముఖ్యమైన సవరణలు బ్యాంక్ డైరెక్టర్ల కోసం గణనీయమైన వడ్డీని అందుకోవడం గురించి కూడా ఉన్నాయి. దాదాపు ఆరు దశాబ్దాలుగా ఎలాంటి మార్పు లేకుండా ఉన్న ఈ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.2 కోట్లకు పెంచాలనే నిబంధన బిల్లులో ఉంది. కోవిడ్ 19 మహమ్మారి కారణంగా ఏర్పడిన సమస్యల తర్వాత బ్యాంకింగ్ చట్ట సవరణ బిల్లులో ఈ ప్రధాన మార్పులు చేశారు. ఇప్పుడు ఒక నామినీకి బదులుగా 4 నామినీలు యాడ్ చేసేందుకు అనుమతి ఉంటుంది. ఖాతాదారుడు మరణించిన తర్వాత డబ్బు ఉపసంహరణను సులభతరం చేయడం దీని ఉద్దేశ్యం.

4 నామినీ ఎంపిక ఎలా పని చేస్తుంది?

డిపాజిటర్లు ఏకమొత్తం నామినేషన్‌ను ఎంచుకోవడానికి బిల్లు అనుమతిస్తుంది. నామినీకి నిర్ణీత శాతం షేర్లు లేదా సీక్వెన్షియల్ నామినేషన్ కేటాయించబడిన చోట నామినీ వయస్సు ప్రకారం బ్యాంకులో డిపాజిట్ చేసిన మొత్తం అందిస్తారు. ఈ మార్పు హోమ్ లోన్‌లకు యాక్సెస్‌ను సులభతరం చేస్తుందని, బ్యాంకింగ్ ప్రక్రియలలో ఆలస్యం తగ్గుతుందని భావిస్తున్నారు. బిల్లు ఆమోదం పొందిన తర్వాత బ్యాంకులు తమ నివేదికలను ప్రతి శుక్రవారం కాకుండా ప్రతి పక్షం రోజుల చివరి రోజున రిజర్వ్ బ్యాంక్‌కు సమర్పిస్తాయి. దీనితో పాటు నోటిఫై చేయని బ్యాంకులు మిగిలిన నగదు నిల్వలను నిర్వహించాలి. సెంట్రల్ కో-ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్‌ను రాష్ట్ర సహకార బ్యాంకు బోర్డులో పనిచేయడానికి కూడా బిల్లు అందిస్తుంది. బిల్లులో మరో ముఖ్యమైన మార్పు చేసినట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఇప్పటి వరకు ఏడేళ్లపాటు ఖాతాలో ఎలాంటి లావాదేవీలు లేకుంటే అది ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్‌కు పంపించినట్లు తెలిపారు. ఈ సవరణ తర్వాత ఖాతాదారుడు ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ నుండి మొత్తం రీఫండ్‌ను క్లెయిమ్ చేయవచ్చు.

## తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీం కోర్టులో ఊరట..



**నమస్తే హైదరాబాద్ :** ఢిల్లీ: తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. తెలంగాణ గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు చేయడం కుదరదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు, మెయిన్స్ వాయిదా కోరుతూ దాఖలైన పిటిషన్ ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. 2022లో ఇచ్చిన గ్రూప్-1 నోటిఫికేషన్ ను పక్కన పెట్టి 2024లో కొత్త నోటిఫికేషన్ విడుదల చేయడం చట్ట విరుద్దమంటూ గతంలో తెలంగాణ హైకోర్టులో కొంతమంది అభ్యర్థులు పిటిషన్ దాఖలు చేశారు. 2024 గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షల్లో కూడా 14 తప్పులున్నాయని, మెయిన్స్ ను వాయిదా వేయాలని కూడా అభ్యర్థులు కోరారు. హైకోర్టులో ప్రిలిమ్స్ రాసిన అభ్యర్థులకు చుక్కెదురవడంతో పిటిషన్ కొట్టివేశారు. హైకోర్టు తీర్పును సుప్రీంలో ప్రిల్సిమ్స్ రాసిన అభ్యర్థులు సవాలు చేశారు. జస్టిస్ పి ఎస్ నరసింహ నేతృత్వంలోని ధర్మాసనం ముందు విచారణ జరిగింది. కోర్టును ఆశ్రయించిన అభ్యర్థులు ఎవరూ ప్రిలిమ్స్ పరీక్షలు పాస్ కానందున మెయిన్స్ వాయిదా వేయాల్సిన అవసరం లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. పరీక్షల నిర్వహణలో కోర్టుల జోక్యం అనవసరమని, దీనివల్ల రిక్రూట్ మెంట్ ప్రక్రియ తీవ్ర జాప్యమవుతుందని కూడా ధర్మాసనం అభిప్రాయపడింది. అభ్యర్థుల అభ్యంతరాలను పక్కన పెట్టి మెయిన్స్ పరీక్షల నిర్వహణకు సుప్రీం ధర్మాసనం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

## రేవంత్ ప్రతిష్టిస్తోంది.. తెలంగాణ తల్లినా.. కాంగ్రెస్ తల్లినా



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, డిసెంబర్ 6: బీఆర్ఎస్ కేంద్ర కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో మాజీ మంత్రి కేటీఆర్పా ల్గొని.. అంబేద్కర్‌కు నివాళు లర్పించారు. . ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ.. ప్రజాసమస్యలపై శాసనసభలో రేవంత్ ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. రేవంత్ ప్రతిష్టిస్తోంది.. తెలంగాణ తల్లినా? కాంగ్రెస్ తల్లినా? అని ప్రశ్నించారు. “ఆహ్వానం మాకు మ్యాటర్ కాదు.. తెలంగాణ తల్లి మాకు మ్యాటర్” అని తెలిపారు. తెలంగాణ తల్లి విగ్రహం అంటే రేవంత్ రెడ్డి ఇంట్లో కార్యక్రమం కాదన్నారు. లగచర్ల, గురుకులాలు, వ్యవసాయ సంక్షోభవం, ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలపై అసెంబ్లీలో ప్రశ్నిస్తామని తెలిపారు. అసెంబ్లీ, మండలి సమావేశాలు కనీసం నెల రోజులు నడపాలని డిమాండ్ చేశారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని కేసీఆర్ ఏర్పాటు చేసినప్పుడు రేవంత్ రెడ్డి ఎక్కడున్నారని ప్రశ్నించారు.

2లో

NH paper 07-12-24 (4).pmd 1 12/7/2024, 5:48 AM

# రేవంత్ ప్రతిష్టిస్తోంది.. తెలంగాణ తల్లినా.. కాంగ్రెస్ తల్లినా

ప్రభుత్వాలు మారినపుడల్లా గత ప్రభుత్వం నిర్ణయాలు మారాలా అని నిలదీశారు. ఇందిరాగాంధీ ఏర్పాటు చేసిన భారతమాత రూపాన్ని వాజపేయి మార్చలేదన్నారు. నాలుగేళ్ళ తర్వాత రాజీవ్ రాంధీ విగ్రహం స్థానంలో తెలంగాణ తల్లి విగ్రహం ఉంటుందని స్పష్టం చేశారు. కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి నోటికి హద్దు అదుపు లేకుండా పోయిందని మండిపడ్డారు. సోనియా గాంధీని బలిదేవత అన్న రేవంత్ ఇప్పుడు తెలంగాణ తల్లి అంటున్నారన్నారు. రేవంత్ చెప్తే.. కేసీఆర్ నేర్చుకోవాల్సిన పరిస్థితిలో లేరన్నారు. మర్యాద.. రేవంత్ అడ్డుకుంటే రాదని.. ఇచ్చుపుచ్చుకోవాలని హితవుపలికారు.కేసీఆర్‌ను గౌరవిస్తేనే.. రేవంత్ రెడ్డిని, ఆయన కుర్చీని గౌరవిస్తామన్నారు. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని రేవంత్ నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. హైకమాండ్ నుంచి వచ్చిన డైరెక్షన్‌తోనే అంబేద్కర్, పీవీ విగ్రహాలను రేవంత్ పట్టించుకోవటం లేదని విమర్శించారు. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం సందర్శనకు అవకాశం ఉ ందన్నారు. 125అడుగుల విగ్రహాం సందర్శనకు అవకాశం ఇవ్వకుండా.. తాళాలు వేసి అపరిశుభ్రంగా తయారుచేశారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలుపుతామంటే పోలీసులతో అడ్డుకుంటున్నారన్నారు."గురుకుల విద్యార్థులను మేను ఎవరెస్ట్ శిఖరాన్ని ఎక్కిస్తే.. రేవంత్ పాడెను ఎక్కిస్తున్నారు" అంటూ విమర్శించారు. యూపీలో తిరగనివ్వటం లేదని మొత్తుకుంటోన్న రాహుల్ గాంధీ.. తెలంగాణలో ఏం జరుగుతుందో తెలుసుకోవాలన్నారు. తెలంగాణలో ఇందిరమ్మ ఎమర్జన్సీనే నడుస్తోంది అంటూ కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు.

# వీరవెల్లి గొర్ల కాపరుల సహకార సంఘం అధ్యక్షుడిగా దయ్యాల మహేష్ కురుమ



నమస్తే హైదరాబాద్ (యాదాద్రి భువనగిరి): డిసెంబర్ 6 యాదాద్రి భువనగిరి జిల్లా వీరవెల్లి గొర్ల కాపరుల సహకార సంఘం అధ్యక్షుడిగా దయ్యాల మహేష్ కురుమ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దయ్యాల మహేష్ కురుమ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను గొర్ల కాపరుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు కురుమ కులస్తులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ప్రభుత్వం నుంచి రావలసిన అన్ని పథకాలను వచ్చే విధంగా చూస్తానని,వాటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# కడిపికొండల లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



కాజిపేట్ డిసెంబర్ 6 నమస్తే హైదరాబాద్ కడిపికొండ లో గ్రామ పార్టీ అధ్యక్షుడు కట్కూరి రమేష్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ పిఏసిఎస్ వైస్ చైర్మన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్మెట వెంకటరమణా గౌడ్ 45వ డివిజన్ అధ్యక్షుడు సట్ల సదానందం గౌడ్ 44వ డివిజన్ అధ్యక్షుడు రాజారపు స్వామి మాజీ కార్పొరేటర్ బస్కే శ్రీలేఖ కృష్ణ %ూఎ జవశ్రీశ్రీ% మండల అధ్యక్షుడు రామ్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కట్కూరి రేవంత్ వర్ధన్నపేట నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బస్కే ప్రణయ్ మండల్ వైస్ ప్రెసిడెంట్ నోటంకి సతీష్ నర్మెట వేణు కోటి సుధాకర్ విజ్జగిరి బస్కే ప్రదీప్ మధు డాక్టర్ శీను వీరస్వామి. తదితరులు పాల్గొన్నారు.

# రేవతి మృతిపై స్పందించిన అల్లు అర్జున్..

హైదరాబాద్, డిసెంబరు 6: పుష్ప-2 ప్రీమియర్ షో సందర్భంగా హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందడం?నా చిత్ర కథానాయకుడు అల్లు అర్జున్ స్పందించారు. బాధిత కుటుంబానికి అండగా ఉ ంటామంటూ ఒక వీడియో విడుదల చేశారు. 20 ఏళ్లుగా ఆనవాయితీగా థియేటర్‌కు వెళ్లి అభిమానులతో సినిమా చూస్తున్నానని.. ఇన్నేళ్లలో ఎప్పుడూ ఏమీ జరగలేదని.. అనూహ్యంగా ఇప్పుడు జరిగిన ఘటన తమను కలచివేసిందని అందులో పేర్కొన్నారు. రేవతి మరణవార్త తెలియగానే తామంతా తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యామని చెప్పారు. "రేవతి కుటుంబానికి.. మా ప్రగాఢ సానుభూతి. మేమేం చేసినా.. ఎంత మాట్లాడినా.. ఆ లోటు పూరించలేనిది" అని ఆవేదన వెలిబుచ్చారు. "మీకు మేమున్నాం. మావైపు నుంచి మీకు ఏ సాయం కావాలన్నా.. మా శక్తి మేరకు చేస్తాం. నా తరపు నుంచి రూ.25 లక్షలు వారి భవిష్యత్తు కోసం ఇవ్వాలనుకుంటున్నాను. ఈ డబ్బుతో సంబంధం లేకుండా.. వైద్య ఖర్చులు కూడా భరిస్తా. ఆ కుటుంబం బాధ్యత నాది" అని భరోసా ఇచ్చారు. "మేము సినిమా తీసేది ప్రేక్షకులను సంతోషపెట్టాలనే. మీరంతా కుటుంబాలతో కలిసి థియేటర్లకు వచ్చి, చూసి ఆనందించాలనే. కాబట్టి, సినిమా చూడ్డానికి వెళ్లినప్పుడు జాగ్రత్తగా ఉండండి. ఎంజాయ్ చేయండి. తిరిగి ఇంటికి క్షేమంగా వెళ్లండి" అని తన అభిమానులకు, ప్రేక్షకులకు హితవు పలికారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి నివాళులర్పించిన ఆసర్ల మౌనిక బీరప్ప..



నమస్తే హైదరాబాద్ (బోడుప్పల్) :భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆసర్ల మౌనిక బీరప్ప. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అంబేద్కర్ బడుగు బలహీన వర్గాలు,సంక్షేమం కోసం పోరాడిన యోధుడన్నారు.ప్రభుత్వ ఫలాలందరికి చెందాలని,సామాజికంగా,ఆర్థికంగా అందరినీ సమానంగా చూడాలని రాజ్యాంగాన్ని రూపొందించడంతో నేటికీ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారమే దేశం నడుస్తోందన్నారు.విద్యార్థి దశ నుంచే కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని వారు కొనియాడారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై విద్యార్థులు పోరాడాలి.

**అసమానతలు లేని సమాజం కోసంవిద్యార్థులు పాటుపడాలి.**

**ప్రొఫెసర్ సుంకర జ్యోతి ప్రిన్సిపల్ ఆర్ట్స్%ఆ% సైన్స్ కళాశాల.**



హనుమకొండ, డిసెంబర్ 6 (నమస్తే హైదరాబాద్): భారతదేశ రాజ్యాంగ నిర్మాత డా. బీ ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకొని డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ (డిఎస్ఎ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ %ఆ% సైన్స్ కళాశాలలో ఆ మహనీయుడికి ఘననివాళి అర్పించడం జరిగింది. ఈయొక్క కార్యక్రమానికి డిఎస్ఎ రాష్ట్ర కన్వీనర్ శ్రవణ్ అధ్యక్షత వహిస్తూ డా బీ.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిని అందిపుచ్చుకొని విద్యాసంస్థల్లో అమలవుతున్న కుల అంతరాలను బద్దలు కొట్టి, కుల, మత, జాతి వివక్ష లేని సమాన విద్యకై పోరాడాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తలుగా వచ్చిన యూనివర్సిటీ ఆర్ట్స్ %ఆ% సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ సుంకర జ్యోతి, తెలుగు విభాగం ఆచార్యులు చింతం ప్రవీణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ దేశంలో అన్ని రంగాలలో అణగారిన వర్గాలు ఎదుర్కొంటున్న అసమానతలు, ముఖ్యంగా నిచ్చెనమెట్ల కుల వ్యవస్థను ప్రశ్నించి, అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు లభించేలా స్వేచ్ఛ, సమానత్వం, స్వపరిపాలనకై పాటుపడేలా అంబేద్కర్ రాజ్యాంగాన్ని నిర్మించారన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎ రాష్ట్ర కో-కన్వీనర్ గణేష్, కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, నగేష్, కిరణ్, సంధ్య, గీతాంజలి, కళాశాల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని డా. బీ ఆర్ అంబేద్కర్ కు నివాళి అర్పించారు.

# అంబేడ్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి..మేయర్ అమర్ సింగ్

వేడిపల్లి (నమస్తే హైదరాబాద్ ): స్వతంత్ర సమరయోధుడు,భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా పిర్జాదిగూడ నగరపాలక సంస్థ మేయర్ అమర్ సింగ్ ఆ మహానేతకు నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత,అణగారిన వర్గాల హక్కులకోసం, సమాజంలోని అసమానతలను రూపుమాపడానికి జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని మహిళా హక్కుల కోసం పదవిని త్యాగం చేశారనీ

అంబేద్కర్ చేసిన కృషిని సేవలను కొనియాడుతూ విద్య,రాజకీయ అంశాలు అభివృద్ధికి రెండు చిహ్నాలు అని గుర్తించిన మొదటి వ్యక్తిహౌఅంబేద్కర్ అని ఆ మహానుభావుని యొక్క ఆశయాలను సాధించడములో ముందుండిహౌదేశ భవిష్యత్తులో మమేకం అయినప్పుడే అంబేద్కర్ కి నిజమైన నివాళి అవుతుంది అని ప్రతి భారతీయుని బాధ్యత అని తెలిపారు .



ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భీమ్ రెడ్డి నవీన్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాడుగుల చంద్రారెడ్డి,పప్పుల అంజిరెడ్డి,పాశం బుచ్చి యాదవ్, పంగా ప్రణయ్ కుమార్,మణిరామ్ నాయక్, సి హెచ్.నరసింహారెడ్డి, సుక్క జయేందర్, బొటుమంచి సునీల్, కాటపాక కుమార్,తవిటి ప్రశాంత్ పాల్గొన్నారు.

# సమ సమాజ నిర్మాణ దార్శనికుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి డిసెంబర్ 06: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 68వ వర్ధంతి పురస్కరించుకొని తుంగతుర్తి మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో శుక్రవారం అరుంధతి యువజన సంఘ%శీ% ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ వైస్ చెర్మన్ చింతకుంట్ల వెంకన్న( బియన్ ) మాట్లాడుతు అంబేద్కర్ గారి ఆశయాలు తో ప్రతిఒక్కరు నడవాలి అని ఈరోజు ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా జీవిస్తూ ఉ న్నమంటే అయన కారణం అని దళిత జాతి శ్రేయస్సు కోసం నిరంతరం పరితపించే వ్యక్తి అని, అయన ఒక శక్తి అని కొనియాడారు, అయన విగ్రహం కు నివాళులు అర్పించినారు. అనంతరం గొట్టిపర్తి గ్రామస్తులు, యువజన నాయకులు మార్కెట్ వైస్ చెర్మన్ గారిని శాలువాతో ఘనంగా సన్మాంచారు .ఈ కార్యక్రమం లో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీధర్ నాయకులు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు చిలుకల వెంకన్న, సింగిల్ విండో డైరెక్టర్ కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గుమ్మడి వెల్లి సోమయ్య, సీనియర్ వార్డు సభ్యులు కోతి యాకన్నా, జలగం పరశురాములు చింతకుంట్ల సైదులు, జలగం శ్రీను, జిలకర శ్రీనివాస్, ఆటో యూనియన్ అధ్యక్షులు చీకటి యాకయ్య, బీసీ నాయకులు కుంచం రామ్మూర్తి, అందే పరుశురాం, చింతకుంట్ల రాజు, చింతకుంట్ల శ్రీను చింతకుంట్ల బిక్షం , నిమ్మల కృష్ణ యాప్ పాషా అశోక్ అరుంధతి యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# దేశానికి అంబేద్కర్ అద్భుతమైన సేవలు అందించారు

కొడకండ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల అండాలు
కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) భారతదేశానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అద్భుతమైన సేవలు అందించారని కాంగ్రెస్ పార్టీ కొడకండ్ల మండల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల అండాలు. దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు తెలిపారు. శుక్రవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా. దేవరుప్పుల మండల కామారెడ్డి గూడెం స్టేజ్ వద్ద గల సమీపంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. భారతదేశానికి అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య భారతదేశానికి రాజ్యాంగం మహిళలకు ఓటు హక్కు ఎస్సీ ఎస్టీ వర్గాల వారికి న్యాయం చేసేలా చట్టబద్ధమైన రిజర్వేషన్ వంటి అనేక పనులను చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు. తదితరులు,పాల్గొన్నారు

# మహనీయునికి నివాళు లర్పించిన సందెల విజయ్ ..



కాజిపేట్ డిసెంబర్ 6 (నమస్తే హైదరాబాద్ ): పశ్చిమ నియోజకవర్గం కాజీపేట మండలం 47వ డివిజన్ బోడగుట్టలో భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 68వ వర్ధంతి సందర్భంగా మహనీయునికి పూలమాల వేసి నివాళులర్పించిన 47వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్ వారితోపాటు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల విద్యాసాగర్ గంగుల రాజి రెడ్డి సత్యవరం మధుకర్ అశోక్ ఇమ్మడి నాగరాజు సురేందర్ యాదగిరి దేవర రమేష్ వంశి విక్రాంత్ సదానందం నివాళులర్పించారు. మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బిఆర్ అంబేద్కర్

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మునిగాల బిక్షపతి

కాజిపేట్ డిసెంబర్ 6 నమస్తే హైదరాబాద్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 68వ వర్ధంతి సందర్భంగా చంద్ర రెడ్డి కాలనీలో ఏ ఆర్ నగర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసిన సందర్భంగా మునిగేలా బిక్షపతి మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఆశయ సాధన కోసం బీసీ ఎస్సీ ఎస్టీ ఇనార్టీ వర్గాలకు చెందిన వారందరికీ రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్లు కల్పించాలని పోరాడి భారత రాజ్యాంగాన్ని రచించిన బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని ప్రతి సంవత్సరం మనం మర్చిపోకూడదని అన్నారు భారత రాజ్యాంగంలోని తీసివేయాలని కొన్ని రాజకీయ శక్తులు చేస్తున్న ప్రకటనలు మానుకోవాలని రాజ్యాంగాన్ని మార్చే అధికారం ఎవరికి లేదని వారి ఆశయసాధనకు అందరం పోరాటాలు చేస్తామని ప్రతిమ భూమి నారు. ఈ కార్యక్రమం సిపిఐ జిల్లా సమితి



సభ్యురాలు రాస మల్ల దీన అధ్యక్షతన జరిగిన సందర్భంగా మునిగాల బిక్షపతి గారు మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ శంకర్ నాయక్, బి ఓ సి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాస మల్ల కుమార్, బండ్లోజు స్వాతి, బండ్లోజు ఉషారాణి, శంకర్పల్లి మౌనిక రాయపురం వనజ, స్వామి, పిట్టల సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# 102 అంబులెన్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం 102 అంబులెన్స్ ను పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కొబ్బరికాయ కొట్టి రిబ్బన కట్ చేసి చేతుల మీదుగా ప్రారంభించారు, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజలకు మరింత ఆరోగ్య సేవలు అందించడానికి ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు, మారుమూల ప్రాంతంలోని ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు, పేద ప్రజలకు ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుంది, 102 అంబులెన్స్ ఎంతోమందికి పేద ప్రజలకు ఆపదగా ఉంటుందని కొనియాడారు, ఈ కార్యక్రమంలోని, కొడకండ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల అండాలు, దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు, మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పూజ, ఏఎన్ఎం , ఆశ వర్కర్ల, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు,పాల్గొన్నారు

# సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి



నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : రాష్ట్రంలోని సమగ్ర శిక్షా అభియాన్ కాంట్రాక్ట్ హౌఔట్ సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చెయ్యాలని సంఘం సభ్యులు హౌడిమాండ్ చేశారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా విద్యాధికారికి హౌసమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా నిర్వహించారు. ఈ మేరకు సమగ్ర శిక్షా ఉద్యోగులు మండల విద్యాధికారి ,మండల పరిషత్ అధికారి, మండల తహసీల్దార్ హౌవినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సమగ్ర శిక్షా కాంట్రాక్ట్, హౌఔట్ సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చెయ్యాలన్నారు. రెగ్యులర్ చేసే వరకు టైం స్కేల్ అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. గత 20 సంవత్సరాల నుండి చాలి చాలని జీతాలతో హౌవిధులు నిర్వహిస్తున్న హౌరాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు కూడా తమ సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. సమాన పనికి సమాన వేతనం హౌసుప్రీం కోర్టు తీర్పు ప్రకారం రెగ్యులర్ అయ్యేందుకు పూర్తి అర్హతలు ఉన్న కేంద్ర రాష్ట్ర పథకాల పేర్లు చెప్పి ఉద్యోగులను హౌపట్టించుకోవడం లేదని,సమగ్ర శిక్షా అభియాన్ పథకం ఆర్థిక వనరులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యం తో నడుస్తున్న ఉద్యోగుల నియామకం రాష్ట్ర పరిధిలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వాలు వహించిన నిర్లక్ష్యం పైన ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో తెలంగాణ పి సీ సీ అధ్యక్షుని హెూదాలో ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి గారు శ్రీ రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన హౌమీని నిలబెట్టుకోవాలని , తక్షణమే రెగ్యులర్ చెయ్యాలని అప్పటివరకు ఎంటీఎస్ ఇవ్వాలని ఉద్యోగులు కోరారు. తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా తమ డిమాండ్ల సాధన కోసం చేస్తున్న సమ్మె లో భాగంగా రంగారెడ్డి జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న 721 కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ హౌఉద్యోగులు డిసెంబర్ 10 వ తేదీ నుంచి సమ్మెబాట పట్టనున్నట్లు యూనియన నాయకులు తెలిపారు.

# డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మందుల సామేల్



నాగారం, నమస్తే హైదరాబాద్ :(డిసెంబర్ 6) భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ మండల పరిధిలోని ఫణిగిరి ఎక్స్ రోడ్డు వద్ద వున్న బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి అని పేదల పెన్నిధి అని అంబేద్కర్ లేకుంటే మనం ఏమైపోయేవాళ్ళమో అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన రాసిన రాజ్యాంగం రిజర్వేషన్ల ఫలితంగానే ఒక దళితుడినైన నేను ఈరోజు ఎమ్మెల్యేగా ఎన్నికయి మీకు సేవ చేస్తున్నానని అందుకు నాకెంతో గర్వాంగా ఉన్నదని అన్నారు. మనం పొందుకుంటున్న ప్రతి అవకాశం అంబేద్కర్ వలన వచ్చినవే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు,నాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తొడుసు లింగయ్య,ఆలకుంట్ల బాలకృష్ణ,పానుగంటి నర్సింహా రెడ్డి, ఎల్మకంటి సోమయ్య,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి పీసీసీ ప్రతినిధి సత్యంరావుని కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు

నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : శేరిలింగంపల్లి యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాకీర్ రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా అసిఫ్ పటేల్ మియాపూర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా ప్రభాకర్ నూతనంగా ఎన్నికైన సందర్బంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం పిసిసి ప్రతినిధి సత్యంరావుని మర్యాదపూర్వకంగా కలిసి హౌధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయనను హౌశాలువాతో సతకరించారు. ఈ సందర్బంగా నూతనంగా హౌఎన్నికైనయూత్ కాంగ్రెస్ నాయకులకు సత్యంరావు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హౌనియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలనీ వారికి హౌదిశానిర్దేశం చేశారు. ఈ హౌకార్యక్రమంలో ఏ బ్లాక్ ప్రెసిడెంట్ ఇలియాస్ షరీఫ్ హౌజిల్లాఅధికార ప్రతినిధి జంగ భరత్ గాంధీ రెడ్డి ప్రధాన కార్యదర్శి అనిల్ రావు యూత్ కాంగ్రెస్ నాయకులు థౌసీఫ్ ఎన్ఎస్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సమీర్ తదితరులు పాల్గొన్నారు.




# సామాజిక రాజకీయ దార్శణికుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్

## తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి డిసెంబర్ 06: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో శుక్రవారం తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఉద్యమాల ముద్దుబిడ్డ తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ దేశానికి వారందించిన సేవలను, అనితర సాధ్యమైన కృషిని స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్య అనంతరకాలంలో ప్రపంచానికే ఆదర్శవంతమైన స్వయంపాలన కోసం రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు. ఆర్థిక సామాజిక రాజకీయ సాంస్కృతిక తదితర రంగాల్లో అణగారిన వర్గాలకు సమాన వాటా సమన్యాయం దక్కేలా రాజ్యాంగాన్ని పొందుపరచడం లో బాబాసాహెబ్ కనబరిచిన దార్శనికత మహోన్నతమైనదని కొనియాడారు. దేశంలో రాష్ట్రాల ఏర్పాటులో భాగంగా అంబేద్కర్ పొందుపరిచిన ఆర్టికల్ 3, ఈ దిశగా వారి దార్శనికత, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మార్గం చూపిందని గుర్తు చేశారు. వివక్షకు వ్యతిరేకంగా తన జీవితకాలం పోరాడిన అంబేద్కర్ అజరామర కీర్తిని ప్రపంచానికి చాటేందుకు తమ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అన్నారు. అనేక విప్లవాత్మక కార్యక్రమాలను అమలు చేసిందని తెలిపారు. దళిత జీవిఅదే స్ఫూర్తిని కొనసాగిస్తూ అన్ని రంగాల్లో వివక్ష లేని సమ సమాజ నిర్మాణానికి అవసరమైన కృషి చేయడం ద్వారానే, అంబేద్కర్ మహనీయునికి మనం అసలైన ఘన నివాళి అర్పించగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, పట్టణ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు, తిరుమల ప్రగడ కిషన్ రావు, నల్లు రామచంద్రారెడ్డి, దాసరి శ్రీను, మాచర్ల అనిల్, కలకోట్ల మల్లేష్, ఆకారపు ముత్తిలింగం, బొంకూరు జలంధర్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్ తో పాడి గేదె మృతి



నాగారం, నమస్తే హైదరాబాద్ :(డిసెంబర్06) కరెంట్ షాక్ తో పాడి గేదె మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పసునూరు గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళ్ళితే పసునూరు గ్రామానికి చెందిన నరాల నాగయ్య తండ్రి బాలయ్యకు చెందిన పాడిగేదే రోజువారీగా మేతకు గ్రామ పరిసరాల ప్రాంతానికి వెళ్లి మేత మేస్తుండగా క్రిందకు వ్రేలాడి వున్న కరెంట్ వైర్లు గేదెకు తగిలి కరెంట్ షాక్ కొట్టడంతో అక్కడికక్కడే గేదె మృతి చెందింది. రోజువారి పాడితో తన కుటుంబాన్ని పోషించుకుంటున్నానని,గేదె మృతి చెందడంతో తన కుటుంబ పోషణకు భారంగా మారిందని బాధితుడు బోరుమని విలపిస్తున్నాడు. పాడి గేదే మృతి చెందడంతో పలువురు గ్రామస్తులు విద్యుత్ ఘాతంతో పాడి గేదే మృతి చెందిందని దీనికి విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాడిద్వారనే తమ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడని, బాధితునికి ప్రభుత్వపరంగా మళ్లీ పాడి గేదెను కొనుగోలు చేసుకొనుటకు ఆర్థిక సహాయం ఇప్పించగలరని ప్రభుత్వాన్ని పలువురు గ్రామస్తులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి నాకు ఆర్థిక సహాయం ఇప్పించగలరని బాధిత రైతు ప్రభుత్వ అధికారులకు తన గోడును తెలియచేశాడు.

# రోజుకు ఎన్నిసార్లు చేతులు కడుక్కోవాలి?



మీ శరీరాన్ని శుభ్రంగా ఉంచుకోవడం మంచిది. చేతులు మురికిగా ఉన్నప్పుడల్లా చేతులు శుభ్రం చేసుకోవాలి. కానీ కొందరు చేతులు పదేపదే కడుక్కొంటారు. ఇది మంచి అలవాటు కాదంటున్నారు నిపుణులు. మరి రోజుకు ఎన్ని సార్లు చేతులను శుభ్రం చేసుకోవలో చూద్దాం. దీనికి సంబంధించి, సికె బిర్లా హాస్పిటల్‌లోని ఇంటర్నల్ మెడిసిన్ కన్సల్టెంట్ డాక్టర్ తుషార్ తాయల్ మాట్లాడుతూ.. మీరు మీ చేతులను రోజుకు ఎన్నిసార్లు శుభ్రం చేసుకోవాలి..? మీ చేతులు ఎంత మురికిగా ఉన్నాయి ? మీరు ఎలాంటి పని చేస్తారు ? అనే దానిపై ఆధారపడి ఉంటుందని అంటున్నారు.మీరు ఏదైనా పని చేస్తున్నప్పుడు, చాలా దుమ్ము ఉన్నప్పుడు మీరు మీ చేతులను శుభ్రం చేసుకోవాలి. మీరు బయటకు వెళ్లి ఎక్కువసేపు ఉంటే, మీ చేతులు ఖచ్చితంగా మురికిగా మారుతాయి. ఈ పరిస్థితిలో మీరు మీ చేతులను శుభ్రం చేసుకోవాలి. చేతులు శుభ్రపరచడానికి సూత్రం ఏమిటంటే, మీ చేతులపై మురికి కనిపిస్తే, మీరు మీ చేతులను శుభ్రం చేసుకోవాలి. లేకపోతే, మీరు బయటి వ్యక్తులతో పరిచయం ఏర్పడినప్పుడల్లా, మీ ముఖాన్ని తాకినప్పుడు, మీ చేతులను ముందుగా శుభ్రపరచుకోండి. అలాగే ఏదైనా తినే ముందు మీ చేతులను శుభ్రపరచుకోండి. లేదంటే శానిటైజ్ చేసుకోవడం మంచిదంటున్నారు. ఏదైనా మురిగిగా ఉన్నప్పుడు, మీరే చేసే పనిని బట్టి చేతులను శుభ్రం చేసుకోవడం అవసరం. అంతేగానీ ప్రతి దానికి చేతులు శుభ్రం చేసుకోవడం మంచి అలవాటు కాదంటున్నారు.

కొంతమంది తమ చేతులను చాలా తరచుగా శుభ్రం చేసుకుంటారు. అది ఇతరులకు ఆందోళన కలిగిస్తుంది. ఇది అబ్సెసివ్ కంపల్సివ్ డిజార్డర్ అనే వ్యాధి అని డాక్టర్ తుషార్ తాయల్ చెప్పారు. ఇది ఒక మానసిక స్థితి. పదేపదే అనుమానంతో చేతులను శుభ్రం చేసుకునే వ్యక్తి తన ఆరోగ్యంపై కూడా అనుమానాలు ఉంటాయంటున్నారు. ఇది ఒక ఫోబియాలాగా. ప్రతి నిమిషానికి మనం చేతులు శుభ్రంగా ఉంచుకోకపోతే, మనకు అనారోగ్యం వస్తుందని భయపడిపోతుంటారు. కొంతమంది తమ ఇళ్లను 10 సార్లు కంటే ఎక్కువ శుభ్రం చేస్తారు. ఇంట్లోకి ఎవరైనా అడుగు పెట్టగానే వెంటనే ఇంటిని శుభ్రం చేయడం మొదలుపెడతారు. ఇది వారి అనుమానం మాత్రమేనని అంటున్నారు.

తరచుగా చేతులు శుభ్రం చేసుకోవడం వల్ల కలిగే నష్టాలు:

మన చర్మంలోని మొదటి పొరలో మనకు మేలు చేసే లక్షలాది బ్యాక్టీరియాలు ఉంటాయి. దీనితో పాటు, ఈ పొర నుండి సహజ నూనెలు బయటకు వస్తాయి. ఇవన్నీ కలిసి మన రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఇది బాహ్య ఇన్ఫెక్షన్ల నుండి మనలను రక్షిస్తుంది. అలాంటప్పుడు మళ్లీ మళ్లీ చేతులు కడుక్కుంటే చర్మంలోని మొదటి పొర దెబ్బతినడంతోపాటు అనేక రకాల నష్టాలను చవిచూడాల్సి వస్తుందంటున్నారు. మొదటి పొర తొలగిపోయినట్లయితే ఏదైనా సూక్ష్మ జీవి మీ రక్తప్రవాహంలోకి సులభంగా ప్రవేశించి మీకు ఇన్ఫెక్షన్‌ని ఇస్తుంది. రెండవది మీరు తరచుగా చేతులు కడుక్కుంటే చర్మం పొడిగా, నిర్జీవంగా మారుతుంది. దాని మెత్తదనం పోతుంది. చర్మం కూడా మళ్లీ మళ్లీ వాచిపోతుంది. అలాగే మీరు నొప్పిని కూడా అనుభవిస్తారు. అందువల్ల, అవసరమైనంత వరకు మాత్రమే చేతులు కడుక్కోవాలి. చేతులు మురికిగా కనిపించినప్పుడు మాత్రమే కడగాలి. చాలా అవసరాలను శానిటైజ్ చేయడం ద్వారా మంచిదంటున్నారు.

# ఇప్పుడు బంగారు నాణేలు, కడ్డీలకు కూడా హాల్‌మార్క్




ఆభరణాల తర్వాత బంగారు నాణేలు, కడ్డీలను కూడా హాల్‌మార్క్ చేసే ప్రణాళికపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి నిధి ఖరే మాట్లాడుతూ.. బంగారు నాణేలు, కడ్డీల హాల్‌మార్కింగ్‌ను తప్పనిసరి చేయడాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని, ల్యాబ్‌లో తయారైన వజ్రాల కోసం కూడా నియమాలను రూపొందిస్తున్నట్లు తెలిపారు. నాణ్యమైన, కచ్చితమైన ఉత్పత్తులను ప్రజలకు అందించడం ద్వారా వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని 'సీఐఐ జెమ్స్ అండ్ జువెలరీ సదస్సు'లో వినియోగదారుల కార్యదర్శి ఖరే అన్నారు. ఆయన మాట్లాడుతూ.. రత్నాలు, ఆభరణాల రంగం మన ఆర్థిక వ్యవస్థకు ఒక ముఖ్యమైన మూలస్తంభమని, ఇది ఎగుమతులు, ఉపాధి రెండింటికీ గణనీయంగా దోహదపడుతుందన్నారు. 40 కోట్లకు పైగా బంగారు ఆభరణాల గుర్తింపు:

జూన్ 23, 2021 నుండి ప్రారంభమైన బంగారు ఆభరణాలు, బంగారు కళాఖండాలకు తప్పనిసరి హాల్‌మార్కింగ్ విధానం విజయవంతంగా అమలు చేయడం గురించి కూడా కార్యదర్శి ప్రస్తావించారు. 40 కోట్లకు పైగా బంగారు ఆభరణాలు ప్రత్యేకమైన హెచ్‌యుఐడి (హాల్‌మార్క్ యూనిక్ ఐడెంటిఫికేషన్)తో హాల్‌మార్క్ చేయబడిందని, తద్వారా మార్కెట్‌లో వినియోగదారులకు ఎక్కువ నమ్మకం, పారదర్శకత ఉందని ఆయన అన్నారు. బంగారు నాణేలు, కడ్డీలకు హాల్‌మార్కింగ్ తప్పనిసరి చేయాలనే ప్రతిపాదన ఉందని, దానిని శాఖ పరిశీలిస్తోందని ఖరే చెప్పారు.స్వర్ణకారులు బంగారాన్ని దిగుమతి చేసుకుంటున్నప్పుడు ఆ బంగారం నాణ్యత గురించి చాలాసార్లు వారికే తెలియకపోవడమే దీని వెనుక ఉన్న ఆలోచన అని ఆయన అన్నారు. భారతదేశ రత్నాలు, ఆభరణాల రంగం మార్కెట్ 2030 నాటికి 134 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా వేశారు. ఇది 2023లో దాదాపు 44 బిలియన్ డాలర్లు. ప్రపంచ స్థాయిలో బంగారం ఎగుమతి చేసే దేశాల్లో భారత్ రెండో స్థానంలో ఉందని, ఇది దేశ మొత్తం ఎగుమతుల్లో 3.5 శాతంగా ఉందని వినియోగదారుల కార్యదర్శి తెలిపారు.

# కొత్త బీసీసీఐ సెక్రటరీ రేసులో ఆ ముగ్గురు!..

జే షా ఐసీసీ ఛైర్మన్ బాధ్యతలు స్వీకరించడంతో, శక్తివంతమైన బీసీసీఐ కార్యదర్శి స్థానంలో అనిశ్చితి నెలకొంది. గ్రెగ్ బార్క్లే స్థానంలో డిసెంబర్ 1 నుండి షా పదవి కాలం మొదలు కానుంది. అతని తర్వాత బీసీసీఐ కార్యదర్శి బాధ్యతలు ఎవరు చేపడతారనే ప్రశ్నలకు ఇంకా అధికారికంగా స్పందించలేదు. బీసీసీఐ నియమాలను అనుసరించి, ఎన్నికైన కార్యదర్శి రాజీనామా చేసిన తర్వాత 45 రోజుల్లోపు ప్రత్యేక సాధారణ సమావేశం నిర్వహించి, కొత్త సభ్యున్ని ఎన్నుకోవాల్సి ఉంటుంది. 2022లో రాజ్యాంగ సవరణ తరువాత, బీసీసీఐ కార్యదర్శి అత్యంత కీలకమైన ఆఫీస్ బేరర్‌గా నిలిచారు. కార్యదర్శి, క్రికెట్‌తో పాటు క్రికెట్‌కు సంబంధం లేని వివిధ విషయాల్లో పూర్తి అధికారాన్ని కలిగి ఉంటారు, %జజుూ% కూడా కార్యదర్శి పర్యవేక్షణలో పనిచేస్తారు. దీంతో, ఆ స్థానానికి సరైన వ్యక్తిని ఎన్నుకోవడం అనివార్యమైంది.

గుజరాత్‌కు చెందిన అనిల్ పటేల్, ప్రస్తుత జాయింట్ సెక్రటరీ దేవ్‌జిత్ సైకియా, డిడిసిఎ అధ్యక్షుడు రోహన్ జైట్లీ వంటి పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. అయితే, ఇప్పటి వరకు ఈ ప్రతిపాదనలు ఊహాగానాలుగానే ఉన్నాయి. షా రాజీనామా తరువాత, సైకియా తాత్కాలికంగా బాధ్యతలు స్వీకరించారు. అయితే, కొత్త కార్యదర్శి నియామకంపై ఇంకా స్పష్టత రాలేదు. ఒక రాష్ట్ర యూనిట్ సీనియర్ అధికారి తెలిపిన వివరాల ప్రకారం, పరివర్తన ప్రక్రియ ఇప్పటికే పూర్తవ్వాల్సింది. %ూ+వీ% సమావేశంలో ఈ అంశాన్ని చర్చించాల్సి ఉన్నా, ఆ సమయంలో ఎటువంటి ప్రశ్నలు తలెత్తలేదు.

ప్రస్తుత మూడు సంవత్సరాల పదవీకాలం 2025 సెప్టెంబర్‌లో ముగుస్తుంది. అంటే, కొత్త కార్యదర్శి దాదాపు ఏడాది పాటు మాత్రమే బాధ్యతలు చేపట్టగలరు. అంతేకాక, ఐసీసీ బోర్డులో బీసీసీఐ కొత్త ప్రతినిధి ఎవరు అనే అంశం ఇంకా తెలియరాలేదు. ఈ సమయంలో, బోర్డు అధ్యక్షుడు రోజర్ బిన్నీ లేదా ఇతర వ్యక్తులు ఆ స్థానాన్ని చేపట్టే అవకాశం ఉందని తెలుస్తోంది.

అంతర్జాతీయ క్రికెట్ సమాఖ్యలో భారత క్రికెట్‌కు బలమైన ప్రతినిధిత్వం అవసరం. జే షా వంటి నేతల ప్రస్థానం దీనిని మరింత ముఖ్యంగా మార్చింది. బోర్డు ప్రతినిధుల ఎంపికలో తగిన వేగం, సమర్థతతో ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. ఈ పరిణామాలు భారత క్రికెట్ పరిస్థితిని మాత్రమే కాకుండా, అంతర్జాతీయ క్రికెట్ రాజకీయాలపై కూడా ప్రభావం చూపే అవకాశముంది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..